తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ మంగళవారం 07 - 04 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3

## శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో

# మోత్కూరు గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు శాఖా గ్రంథాలయం నూతన చైర్మన్‌గా రెండోసారి నియమితులైన మున్సిపల్ కేంద్రానికి చెందిన కోమటి మత్స్యగిరిని సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి సన్మానించి కమిటీ సభ్యులు శుభాకాంక్షలు చెప్పారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం చైర్మన్ మత్స్యగిరి ఎంతో కృషి చేశారని, ముమ్మందు గ్రంథాలయాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు, సభ్యులు బయ్యని రాజు, బుర్ర కృష్ణ, బందెల రవి, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



ప్రజావారధి/శాలిగౌరారం

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలో సోమవారం బీజేపీ జెండాను మండల అధ్యక్షుడు తోట వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ సూర్యాపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, గ్రామాల అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చాడ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు తుల వెంకటేశ్వర్లు, బోడ రాజు, ఆకుల రవి, రెబ్బ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
మంగళవారం
జనరల్ న్యూస్
07 - 04 - 2026


# జోలంవారిగూడెంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**ప్రజావారధి/శాలిగౌరారం**

శాలిగౌరారం మండలం జోలంవారిగూడెం ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరి పాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నా రు. ముఖ్యమంత్రిగా జంగిలి సిరి వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సలీమా, నజీర్ పాల్గొన్నారు.

## ఫ్రీజింగ్‌లో పెట్టిన రెండో విడత

# దళితబంధు నిధులు విడుదల చేయండి

- కలెక్టర్‌కు దళితబంధు లబ్ధిదారుల విన్నపం
- గ్రౌండింగ్‌లో చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం



**ప్రజావారధి/మోత్కూరు**

ఫ్రీజింగ్‌లో పెట్టిన రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని కోరుతూ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల దళితబంధు లబ్ధిదారులు సోమవారం మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ ఆధ్వర్యంలో యాదాద్రి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడత దళితబంధు పథకంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 254 మంది లబ్ధిదారులకు 2023లో రూ.3 లక్షల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారని, ఆ సమయంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో మిగతా రూ.7 లక్షలు నిధులు విడుదల చేసి గ్రౌండింగ్ చేయలేకపోయారని, ఆ తర్వాత లబ్ధిదారుల ఖాతాలను ఫ్రీజింగ్‌లో పెట్టారని తెలిపారు. లబ్ధిదారులకు నిధులు విడుదల కాక ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా వారు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. లబ్ధిదారుల ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తేసి వారి ఖాతాల్లో ఉన్న రూ.3 లక్షలకు మరో రూ.7 లక్షల చొప్పున నిధులు కూడా విడుదల చేసి లబ్ధిదారులకు ఉపాధి కల్పించేందుకు వెంటనే గ్రౌండింగ్ చేయాలని కోరారు. ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తేయడంతో పాటు లబ్ధిదారులకు ఉపాధి కల్పించేందుకు వెంటనే గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధితశాఖ అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితబంధు లభిదారులు చెడిపల్లి రఘుపతి, బంగారయ్య, అంజయ్య, మహేందర్, కూరెళ్ల రమేష్, బాలెంల నరేందర్, జిల్లా శివాజీ, జక్కుల గిరి, ఇటీకాల సుధాకర్, కూరెళ్ల మహేష్, కూరెళ్ల నాగరాజు, రుద్రపల్లి గణేష్, బండి వెంకన్న, సూరారం రాజు, ముక్కెర్ల రమేష్, మెంట ఎల్లయ్య, చెడిపెల్లి ఆనంద్, కడియం స్వామి తదితరులు పాల్గొన్నారు.





గజ్వేల్‌లో కేసీఆర్ ఆఫీస్‌పై దాడి..

# కాంగ్రెస్ గూండాగిరికి నిదర్శనం

## బీఆర్ఎస్ జిల్లా నాయకులు బందెల శ్రీను

**ప్రజావారధి/మోత్కూరు**
గజ్వేల్‌లో కేసీఆర్ ఆఫీస్‌పై దాడి కాంగ్రెస్ గూండాగిరికి నిదర్శనమని, ప్రజలకు చేసిందేమీ లేక చెప్పుకోలేక ప్రతిపక్షంపై కాంగ్రెస్ అసహనంతోనే దాడికి పాల్పడిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బందెల శ్రీను అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ఆఫీస్‌పై కాంగ్రెస్ గూండాలు దౌర్జన్యంగా దాడికి పాల్పడ్డారని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు పదేళ్లు సీఎంగా రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశారని, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, కాళేశ్వరంతో రైతుల సాగునీటి కష్టాలు తీర్చారని, ప్రజల హృదయాల్లో నిలిచిన కేసీఆర్ ఆఫీస్‌పై దాడికి పాల్పడటం కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయానికి నిదర్శనమన్నారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు తెరలేపిందని, రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై దాడికి పాల్పడటమంటే తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసినట్టేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని, ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకనే డైవర్ట్ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, రానున్న కాలంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.